# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

సోమవారం 20, మార్చి 2023 — 8 పేజీలు


## గూడెం సత్తన్న సన్నిధిలో కలెక్టర్ దంపతులు



## బిఆర్ఎస్ ప్రభుత్వం దోపిడి పాలన



# సాగిస్తోంది

- -ఖానాపూర్ ఎమ్మెల్యే కమిషన్ లేనిదే కొబ్బరికాయ కొట్టరంట
- -తెలంగాణలో అతిపెద్ద స్కాం మిషన్ భగీరథ
- -దళిత బంధులో కూడా కమిషన్ల పర్వం
- -లిక్కర్ స్కామ్‌తో తెలంగాణకు తలవంపులు తెచ్చిన ఎమ్మెల్సీ కవిత
- -టీఎస్‌పిఎస్ పేపర్ లీకేజ వ్యవహారంలో బిజేపి, బిఆర్ఎస్ రెండు తోడుదొంగలే...

2లో



ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

భట్టి విక్రమార్క పాదయాత్ర వాడి, వేడిగా సాగింది



వివరాలు 2 లో..

## రైతు భీమా

# ధీమా...!



- ... అన్నదాత మరణిస్తే రూ. 5 లక్షల సాయం
- ... రైతులకు భారం కాకుండా ప్రభుత్వమే ప్రీమియం చెల్లింపు
- ... పైరవీలు, దళారుల ప్రమేయం లేకుండా నేరుగా నామిని ఖాతాలో సొమ్ము జమ
- ...మండలంలో 148 మందికి లబ్ది



## ఇంద్రవెల్లిలో కదం తొక్కుతున్న

# రియల్ మాఫీయా

2 లో..

- - 170, పీసా యాక్ట్, చట్టాలను ఉల్లంఘిస్తూ భారీ అంతస్తుల భవన నిర్మాణాలు
- - నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా అక్రమ వెంచర్లు
- - అడిగే నాథుడు లేకపోవడంతో రెచ్చిపోతున్న మాఫీయా
- -మామూళ్ల మత్తులో సంబంధిత అధికారులు





2 లో..

## రైతులకు నష్టపరిహారం అందకపోతే

# ఆందోళన చేస్తాం

బోథ్, ప్రభాతవార్త : బోథ్ మండలంలో నిన్న కురిసిన వడగండ్ల వానకి మండలంలోని పలు గ్రామాల్లో కొన్నివేల ఎకరాలలో పంటనష్టం జరిగింది.వెంటనే పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.



# ఇంద్రవెల్లిలో కదం తొక్కుతున్న రియల్ మాఫీయా

*ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:*

**మొదటిపేజీ తరువాయి :** ఏజెన్సీ ప్రాంతమైన ఆదివాసీ అమరవీరుల గడ్డలో అక్రమార్కుల దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఏజెన్సీ లో చట్టాలకు విరుద్ధంగా అక్రమ లేఅవుట్లు, భారీ అంతస్తుల భవనాలు, విచ్చల విడిగా బెల్ట్ షాపులు ఇలా అడ్డగోలుగా అక్రమ వ్యాపారస్తులు దోచుకుంటున్నారు. 1/70 చట్టానికి తూట్లు పొడిచి ఏజెన్సీప్రాంతంలో అక్రమ వెంచర్లు ఏర్పాటు చేసి ప్లాట్లు విక్రయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనుల కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన 1/70 చట్టం అమలులో నోచుకోవడం లేదు. ఇంద్రవెల్లి మండల కేంద్ర పరిధిలో లింగూడ పోయే దారి పక్కన గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా వెంచర్లు ఏర్పాటు చేశారు. చట్టానికి విరుద్దంగా ఉల్లంఘిస్తూ, నిబంధనలను వ్యతిరేకంగా రియల్ ఎస్టేట్ వెంచర్లు చేసి అమ్మకాలు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో గిరిజనేతరులు నివాస స్థలాలు కొనుగోలు చేయడం చట్ట విరుద్ధం కానీ ఇక్కడ భారీ వాణిజ్య సముదాయాలు సైతం నిర్మిస్తున్నారు. అయినప్పటికీ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిసునతన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన హక్కులను దోపిడీదారులు కాలా రాస్తున్నాయి. ఈ దోపిడిదారుల వల్ల భూములు ధరలు అమాంతంగా పెరిగి పోతున్నాయి. గిరిజనులు నివాస స్థలాలు కొందాం అనుకున్నా అందనంత ఎత్తులో ధరలు పైకెత్తుతున్నాయి. అక్రమించిన భూములకు నిబంధనలు అడ్డు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. 1/70 యాక్ట్ 1970లో వస్తే చట్టం రాకముందు భూములు కొనుగోలు చేసినట్లుగా తప్పుడు రికార్డులు సృష్టించి కబ్జాలకు పాల్పడుతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 యాక్ట్ ఉల్లంఘనలు జరుగుతున్నాయి. గిరిజన భూము లను కొందరు అక్రమార్కులు రిజిస్ట్రేషన్లు చేయించు కుంటు న్నారు. అడ్డుకట్ట వేయాల్సిన సంబ ంధిత అధి కారులు మాత్రం మామూలు మత్తులు జోకు తున్నాయి. ఎవరైనా అక్రమార్కులను ప్రశ్నిస్తే వారిపై పోలీసు కేసులు నమోదు చేస్తున్నారు. వెంచర్లు ఏర్పాటు చేయాలంటే కొన్ని నిబంధనలు పాటించాలికొత్త పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం వెంచర్లు ఏర్పాటు చేయాలంటే ముందు భూమి మార్పిడి పత్రాన్ని పొందాలి. తర్వాత కనీసం 10శాతం స్థలాన్ని గ్రామ పంచాయతీ పేరిట రిజిస్ట్రేషన్ చేసి కనీసం సౌకర్యాలైన డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్, మంచినీటి సదుపాయం, రోడ్డు వసతులు కల్పించి గ్రామ పంచాయతీకి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. గ్రామపంచాయతీ అనుమతికి మండల పంచాయతీ అధికారులు వాటిని పరిశీలించి అన్ని సదుపాయాలు సక్రమంగా ఉంటేనే పంచాయతీ పాలక వర్గం అమోదంతో డీటీసీపీకి అనుమతి పంపాలి, డీటీసీపీ అనుమతులు వచ్చిన తర్వాత ప్లాట్లను విక్రయించాల్సి ఉంటుంది. అక్రమ వ్యాపారస్తులు ఇవేమి పట్టించుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా వెంచర్లు ఏర్పాటు చేసి ప్లాట్లు అమ్ముకుంటున్నారు. ఇంద్రవెల్లి ప్రాంతంలో గిరిజన హక్కులను రక్షించడానికి 1/70 యాక్ట్, పిసా యాక్ట్‌లు ఉన్నాయి. 1/70 యాక్ట్ ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులు భూములు కొనుగోలు చేయరాదు.సామాన్య ప్రజలు నివాస స్థలాలు కొనుగోలు చేయాలనుకున్న ఈ దోపిడీ దారులు వల్ల భూముల ధరలు అమాంతంగా పెరిగిపోతున్నాయి. దీనికి కారణమైన దోపీడిదారులపై చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

# 'రైతు భీమా.. ధీమా..!

*కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :*

**మొదటిపేజీ తరువాయి :** ఏదైనా కారణంతో రైతు మరణిస్తే గతంలో ఆ కుటుంబం పరిస్థితి దయనీయంగా ఉండేది. ఈ క్రమంలో దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో ప్రభుత్వ 'రైతుభీమా' పథకాన్ని అమలు చేస్తుండటంతో చిన్న,సన్నకారు,బడా రైతులనే తేడా లేకుండా ఏ రైతు మరణించినా బాధిత కుటుంబానికి భీమా సొమ్ము రూ. 5 లక్షలు అందడంతో అపత్కాలంలో అండగా నిలుస్తుంది.

**148 మంది రైతులు... రూ. 7.40 కోట్ల సాయం...**

రైతుభీమా పథకం ప్రారంభం నుండి ఇప్పటి వరకు కాగజ్‌నగర్ మండలంలో 148 మంది రైతులు వివిధ కారణాలతో మృతిచెందగా ఒక్కో బాధిత కుటుంబానికి రూ. 5లక్షల చొప్పున రూ. 7.40 కోట్లు (7 కోట్ల 40లక్షలు) అందజేసినట్లు వ్యవసాయాది .కారిక లెక్కలు చెబుతున్నాయి. 2018-19వ సంవత్సరంలో 39 మంది రైతులు, 2019-20లో 25 మంది, 2020-21లో 39 మంది, 2021-22లో 24 మంది, 2022-23లో 21 మంది రైతులు మరణించడంతో సదరు రైతుల నామినీలకు రైతుభీమా అందించినట్లు వ్యవసాయాధికారులు చెపుతున్నారు.



**అంతా పారదర్శకంగా.....**

రాష్ట్ర ప్రభుత్వం 2018, ఆగస్టు 15 నుండి రైతు భీమా పథకాన్ని అమలు చేస్తోంది. 18 నుంచి 59 ఏళ్లలోపు వయసు ఉన్న రైతుల వివరాలను వ్యవసాయశాఖ అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసి బాడ్లు అందజేశారు. రైతులపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ప్రభుత్వమే ఎల్ఐసీకి ప్రీమియం సొమ్ము చెల్లిస్తోంది. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కఠిన నిబంధనలు విధించడంతో ఎలాంటి అవకతవకలు లేకుండా భీమా పథకంలో రైతుల పేర్ల నమోదు మొదలు రైతు మరణిస్తే బాధిత కుటుంబానికి భీమా సొమ్ము 10 రోజుల్లో అందేలా పారదర్శకత పాటిస్తున్నారు. రైతు మరణం ప్రమాదమా, సహజమరణమా అని చూడ కుండా చనిపోయిన 10 రోజుల్లోనే నామినీ యొక్క బ్యాంకు ఖాతాల్లో రూ. 5 లక్షల భీమా సొమ్మును జమ చేస్తున్నారు.

**నేరుగా ఖాతాల్లోనే : రామకృష్ణ, మండల వ్యవసాయాధికారి**



రైతు భీమా చేసుకున్న రైతు ఏ కారణం చేత అయినా మరణించినా విషయం తెలుసుకొని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం. ఆ రైతుకు నామినీగా ఉన్న వారి బ్యాంకు ఖాతాలో నేరుగా ఎల్ఐసీ వారు 10 రోజుల్లోనే రూ.5లక్షల భీమా సొమ్ము జమ చేస్తారు. దీనికి సంబంధించిన ప్రొసిడింగ్ కాపీని రైతు కుటుంబ సభ్యులకు అందజేస్తాం. పథకం ప్రారంభం నుండి ఇప్పటి వరకు 148 మంది రైతులు వివిధ కారణాలతో మరణించగా వారి నామినీలకు 7.40 కోట్ల రూపాయలు రైతుభీమా డబ్బులను అందించాం.

# రైతులకు నష్టపరిహారం అందకపోతే రైతులతో కలిసి ఆందోళన చేస్తాం

**మొదటిపేజీ తరువాయి :** అందులో భాగంగా బోథ్ నియోజకవర్గ



బాధ్యులు వెన్నెల అశోక్‌తో కలిసి తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సామ అన్వేష్‌రెడ్డి పొచ్చెర, కనుగుట్ట గ్రామాలలో పర్యటించి అక్కడ ఉన్న మొక్కజొన్న రైతులతో కలిసి పంట పొలాలనఉ సందర్శించి వారి పంట వివరాలను, వారికి జరిగిన నష్టాన్ని తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి వికారాబాద్ జిల్లాలో జరిగిన పంటనష్టాన్ని చూడడానికి కూతవేటు దూరంలో ఉన్న మర్పిళ్ల మండల కేంద్రానికి గాలిమోటారులో వెళ్లి జరిగిన నష్టానికి ఎంత ఇస్తాం ఇప్పుడు ఇస్తాం అని ఎందుకు చెప్పలేదన్నారు. గత ఎనిమిదేళ్లుగా ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోతే నయాపైసా కూడా రైతులకు ఇవ్వడం లేదని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల భీమా పథకాన్ని గాలికొదిలేశారన్నారు. తెలంగాణ వ్యాప్తంగా మొక్కజొన్న పండ్ల తోటలు 90 శాతం, కూరగాయ తోటలు పూర్తిగా నష్టపోయాయని అన్నారు. పంటలు నష్టపోతే రైతులను ఆదుకునే వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చిందన్నారు. గతంలో జరిగిన పంట నష్టాలతో పాటు ఇప్పుడు జరిగిన పంటలకు కూడా వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతులతో కలిసి పోరాటాలకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ పర్యటనలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేష్, మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డితో పాటు మల్లెపూల సత్యనారాయణ, నల్ల శ్రీకాంత్‌రెడ్డితోపాటు రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*గరిడేపల్లి, మార్చి 19 ప్రభాతవార్త*

మండలంలోని మర్రికుంట వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి చనిపోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల పట్టణానికి చెంది న సయ్యద్‌బాబు(70) సూర్యాపేట వైపు నుంచిల మర్రికుంట గ్రామశివారులో ఎదురుగా వస్తున్న డిసిఎం ఢీకొనడంతో సయ్యద్‌బాబుకు తీవ్ర గాయాలయ్యి అక్కడికక్కడే మృతి చెందినట్లు గరిడేపల్లి ఎస్ఐ కొండల్‌రెడ్డి తెలిపారు. సయ్యద్‌బాబు రెండురోజుల క్రితం తన కూతురు గ్రామమైన చివ్వెంల మండలంలోని బొక్కలతండ గ్రామానికి వెళ్లాడు. ఆదివారం తిరిగి నేరేడుచర్లకు వస్తుండగా ఈప్రమాదం చోటుచేసుకుంది. మృతుని కుమార్తె షేక్ హసేనా పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కొండల్‌రెడ్డి తెలిపారు.

# -ఖానాపూర్ ఎమ్మెల్యే కమిషన్ లేనిదే కొబ్బరికాయ కొట్టరంట

**-తెలంగాణలో అతిపెద్ద స్కాం మిషన్ భగీరథ**

**-దళిత బంధులో కూడా కమిషన్ల పర్వం**

**-ప్రభుత్వం దోపిడి పాలన సాగిస్తోంది**

**-లిక్కర్ స్కామ్‌తో తెలంగాణకు తలవంపులు తెచ్చిన ఎమ్మెల్సి కవిత**

**-టీఎస్‌పిఎస్ పేపర్ లీకేజి వ్యవహరంలో బిజేపి, బిఆర్ఎస్ రెండు తోడుదొంగలే...**

*ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

భట్టి విక్రమార్క పాదయాత్ర వాడి, వేడిగా సాగింది ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ అదిలాబాద్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణుల మధ్య మధ్య, ప్రజాసమస్యలను వింటూనే అడవి బిడ్డల గురించి ప్రజల్లో చైతన్యాన్ని కలిగించే దిశగా సాగింది.

భట్టి విక్రమార్క పాదయాత్ర నాలుగవ రోజు వాడి వేడిగా సాగింది. ఆదిలాబాద్ జిల్లా, ఖానాపూర్ నియోజకవర్గంలో జనం ఎన్నో సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. భట్టి మాట్లాడుతూ విద్వేషాలతో దేశాన్ని విడగొట్టతున్న బిజేపి అని దేశ సంపదను కొంత వ ం ది ే s వంచుతున్నారు. మోడి పాలనలో ఆర్థికంగా ఉన్నవారు.. లేని వారనే అసమానతలు పెరిగాయి ఆర్థిక అసమానతలతో దేశాన్ని రెండుగా చీలుస్తున్న బిజెపి దేశాన్ని విచ్చిన్నం చేస్తున్న బిజేపి నుంచి జాతిని ఏకం చేయడానికి రాహుల్ గాంధీ భారత్ జోడో చేశారు. భారత్ జోడో కొనసాగింపుగానే హాథ్ సే హాథ్ పాదయాత్ర.ఏఐసిసి ఆదేశాలతో రాష్ట్ర కాంగ్రెస్ పక్షాన రాష్ట్రంలో ఒక పక్కన పిసిసి అధ్యక్షులు రేవంత్, ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నేను ఈ పాదయాత్ర చేస్తున్నాం.తెలంగాణ లక్ష్యాన్ని చేరుకోకుండా, అడ్డుకుంటున్న ప్రభుత్వానికి బుద్ధి చెప్పుదాము..పోడు భూములకు పట్టాలు వస్తాయని ఆశ పడ్డాం..చివరకు అడవుల్లోకి రానియ్యాడం లేదు. జన్నారంలో చేపల వేటకు కేసులు పెట్టారు. ఇది ఫ్రెంచ్, పోర్చు గ్రీసు, బ్రిటీష్ ప్రభుత్వమా.. వేరే దేశం ప్రభుత్వం అన్నట్టుగా దుర్మార్గంగా వ్యవహరిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం మూడేళ్ళుగా కుండలు చేసుకోవడానికి అడవి నుంచి మట్టి కూడా తీసుకొనివ్వడం లేదు. కట్టేలు తెచ్చుకొనివ్వడం లేదు. సాగు నీళ్లు ఇవ్వరు. బొర్లు వేసుకొనివ్వరు. అడవి నుంచి గిరిజనులను ఖాళీ చేయించే అతిపెద్ద కుట్ర చేస్తున్న బిఆర్ఎస్. ఆదివాసుల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుంది. వారికి అండగా నిలబడుతుంది.

**--బిఆర్ఎస్ పాలనలో నిర్వీర్యం అవుతున్న ఐటీడిఏ...**

గిరిజనుల సంక్షేమ పథకాలకు కోతపెట్టిన ప్రభుత్వం. ఇంటింటికి నీరు అందించే మిషన్ భగీరథ పథకానికి 42వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాం అని చెప్పారు. ప్రతి ఇంటికి నీరు రావడం లేదు. దస్నాపూర్ అందుగూడలో చేద బావులు దిక్కు అయ్యాయి. ట్యాంక్‌లు కట్టి బిల్లులు తీసుకున్నారు. అతి పెద్ద స్కాం మిషన్ భగీరథ అని, పేపర్ లీకేజీతో నిరుద్యోగుల ఆశలను నిండా ముంచిన ప్రభుత్వం, టీఎస్పీఎస్పీ బోర్డు చైర్మన్ సభ్యులను సెక్రటరీని వెంటనే తొలగించాలి. టిఎస్‌పిఎస్‌సి బోర్డును నియమించిందేవరో వారు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి. పేపర్ లీకేజీ తమకు సంబంధం లేదని అంటే ఎట్లా ఎవరికి సంబంధం ఇన్నాళ్లు నిరుద్యోగులు పోటీ పరీక్షల కోసం పెట్టిన ఖర్చు తిరిగి ఇవ్వాలన్నారు. తెలంగాణ కేసిఆర్ పాలు అయింది. టిఎస్‌పిఎస్‌సి నియమించిన వారు మంత్రా ముఖ్యమంత్రా ఎవ్వరు నియమిస్తే వాళ్ళే రాజీనామా చేయాలి. ప్రభుత్వం దోపిడి పాలన సాగిస్తుంది. పార్టీలో విభేదాలు లేవు. భిన్నాప్రాయాలు ఉన్నాయి. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీ వ్యవహారంలో బిజెపి, బిఆర్ఎస్ రెండు తోడు దొంగలే శరణి వల్ల ఆదిలాబాద్ జిల్లా వాసులే ఎక్కువగా నష్టపోయారు. ధరణితో బలహీన వర్గాల ప్రజలు లక్షల ఎకరాల భూమిని కోల్పోయారని ఎన్నో ఏళ్ళుగా ఉన్న హక్కులు కోల్పోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ధరణి ప్రక్షాళన చేస్తాం. రైతులు ఆయుధాలు పట్టి పోరాటం చేసిన చరిత్ర తెలంగాణకు మాత్రమే ఉంది. ప్రపంచంలో ఎక్కడా లేదు. ప్రజా పోరాటాల లక్ష్యాలను కాంగ్రెస్ మాత్రమే చట్టాలుగా మార్చిందని, ఈ ప్రభుత్వం వచ్చిన అప్పటి నుంచి పంట నష్ట పరిహారమే లేదు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు అంచనా వేసి పంట నష్టపరిహారం చెల్లించాలన్నారు.

**--లిక్కర్ స్కాంతో తెలంగాణకు తల వంపులు తెచ్చిన ఎమ్మెల్సీ కవిత**

క్రేజీవాల్ నుంచి కవిత వరకు అందరి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, అభినవ గాంధీ అని టోపిలు పెట్టుకొని అవినీతిని ఊడ్చివేస్తానన్న కేజ్రీవాల్ లిక్కర్ స్కామ్‌కు పాల్పడిన అంశంపై అన్న హాజరే బయటకు వచ్చిస్పందించాలి అన్నారు. ఖానాపూర్‌లో ఎమ్మెల్యే కమిషన్ లేకుంటే కొబ్బరి కాయ కొట్టరటా అని దళిత బంధు, ట్రాక్టర్ ఇవ్వడానికి, ఏ పనికైనా కమిషన్ అడుగుతున్నారని సొంత పార్టీ నేతలే చెపుతున్నారన్నారు. కమిషన్లు బాధలు తట్టుకోలేక సర్పంచులు బిఆర్ఎస్‌ను విడిచేందుకు సిద్ధమవుతుంద్రు గెలిచిన ఎంపి సోయా బాబురావు చేసిన అభివృద్ది ఏమీ లేదు. కేంద్రం నుంచి ఎలాంటి నిధులు తీసుకురాలేదు. కాంగ్రెస్ పార్టీ కట్టిన వడెం తప్పా ఖనాపూర్‌కు ఏ ప్రాజెక్టు రాలేదని ఈ రోజు జరిగిన పాదయాత్రలో టిఆర్ఎస్, బిజేపిని దుయ్య బట్టారు.

# ఐఎఫ్‌టియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**- జిల్లా ప్రధాన కార్యదర్శి సునారికారి రాజేష్**

<u>పెంబి, ప్రభాతవార్త :</u>

పెంబి మండల కేంద్రంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సునారికారి రాజేష్ మాట్లాడుతూ ఈనెల 25,26,27 తేదిలలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరుపుకోబోతుందని అన్నారు. బీజేపీ మోడీ ప్రభుత్వం 8 సంవత్సరాల కాలంలో లాభాలు ఆర్జించే ప్రభుత్వ రంగ పరిశ్రమలను దేశ సంపదను, సహజ వనరులను కార్పోరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తున్నదని, ఆయిల్ గ్యాస్, స్టీలుబొగ్గు, కరెంటు, టెలికాం తదితర



ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడానికి పెట్టారని అన్నారు. కార్మికవర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్‌లు తీసుకువచ్చి కార్మికవర్గం మరణశాసనం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదని, రాష్ట్రంలో 3 లక్షల మంది కాంట్రాక్టు కారఇ్మకులను పర్మినెంట్ చేస్తానని హామీని అమలు చేయలేదని అన్నారు. గత 6 నెలల నుంచి వేతనాలు విడుదల చేయడం లేదని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికవర్గ వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. అందుకే కార్మికుల హక్కుల కోసం, భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం కోసం ఈ మహాసభలకు కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం లింగన్న, విజయ్, రాజుబాయి, నిర్మల, ఏఐకెఎంఎస్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి మంచికంటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాడాల దేవి వార్షికోత్సవం

**- పూజలో పాల్గొన్న మాజీ ఎంపీ రాథోడ్ రమేష్**

<u>పెంబి, ప్రభాతవార్త :</u>

పెంబి మండలం ఎంగ్లాపూర్ గ్రామంలోని అటవీ ప్రాంతంలో ఉన్న ఆదివాసి, నాయకపోడ్‌ల ఆరాధ్యదైవం మాడాల దేవి వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీల ప్రత్యేక ఆహ్వానం మేరకు మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ పెంబి మండల బీజేపీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాడాల దేవితల్లి కృప కటాక్షాలతో ప్రజలందరూ చల్లగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట బిజెపి మండల అధ్యక్షులు తులాల సదాశివ్, నాయకులు భుక్య గోవింద్, మాజీ ఎంపిపి రామేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సదాశివ్, ఎల్లయ్య, మాజీ ఎంపిటిసిలు దారాసింగ్, రామ్‌సింగ్, ఆదివాసి నాయకులు గోరి పెద్దయ్య, బిజెపి నాయకులు శ్రీనివాస్, మహేంధర్, ఐటిసెల్ కన్వీనర్ తులాల వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో యువత పోరాడాలి

<u>నల్లగొండ టౌన్, మార్చి 19 ప్రభాతవార్త</u>



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం మృతి సిపిఎం, ప్రజా ఉద ్యమాలకు తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక దొడ్డి కొమురయ్య భవన్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం కమ్యూనిస్టు సిద్దాంతాలను ధృడంగా నమ్మి 16 ఏళ్ల వయస్సులో ఉద్యమంలోకి వచ్చారన్నారు. తెలంగాణలో భూమి, భుక్తి, వెట్టిచాకిరీ, బానిసత్వానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో ఆమె పాల్గొన్నారన్నారు. తరువాత కాలంలో గెరిల్లా పోరాటంలో మహిళలను చేర్చుకోవడం, వారికి శిక్షణ ఇవ్వడంలో ఆమె కీలకపాత్ర పోషించారన్నారు. రాష్ట్రంలో సారా వ్యతిరేక ఉద్యమంలో చురుగ్గా పాల్గొనా ్నరన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా సమస్యలపై వాణి వినిపించారన్నారు. శాసనసభలో సైతం ఆమె అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వాలు గడగడలాడేవన్నారు. నైజాం నవాబు పాలనలో అరాచకాలు, రజాకారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాన్ని మల్లు స్వరాజ్యం ముందుండి నడిపించారన్నారు. మల్లు స్వరాజ్యం కుమారుడు మలు ్ల గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలపై నిర్బంధంతో పాటు నాయకులను హత్యలు చేసినప్పుడు ఆ ప్రాంతాల్లో పార్టీని కాపాడడంలో ముందున్నారన్నారు. ఆమె జీవితం నేటికీ మా కుటుంబంతో పాటు సమాజానికి ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, చిన్నపాక లక్ష్మీనారాయణ, పాలడుగు ప్రభావతి, మహ్మద్ సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పొట్టబత్తిని యాదగిరి, గుండాల నగేష్, భూతం అరుణకుమారి పాల్గొన్నారు.

# గ్రామీణ కళలను పరిరక్షించుకోవాలి

<u>చౌటుప్పల్, మార్చి 19 ప్రభాతవార్త</u>



గ్రామీణ కళలను పరిరక్షించుకోవాలని ఎస్ఐ అనిల్ అన్నారు. గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి అష్టమ వార్షికోత్సవ వేడుకల ఆహ్వాన పత్రికలను ఆదివారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం వెల్లంకిలోని కూరేళ్ల విఠలాచార్య ఇంటికి వెళ్లి ప్రతినిధులు ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధయ క్షులు పోలోజు శ్రీధర్‌బాబు, గౌరవ సలహాదారులు ఎరుకల మల్లేశంగౌడ్, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, వీసం చంద్రారెడ్డి, దొడ్డి రాములు, చిట్టిప్రోలు వెంకటేశం, నల్ల పర్వతాలు తదితరులున్నారు.

# బ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలోఊడూరు ప్రత్యేక పూజలు

<u>బీబీనగర్, మార్చి 19 ప్రభాతవార్త</u>

భువనగిరి మున్సిపాలిటీలోని రాయగిరిలోని శ్రీ బ్రమరాంబ మల్లికార్జున స్వామి, శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవాల్లో ఆదివారం బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాదవ సంఘం ఆధ్వర్యంలో నారాయణరెడ్డిని ఘనంగా సన్మానిచారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు మేకల బాలనర్సింహా, కార్యదర్శి రమేస్, కోశాధికారి మల్లేబోయిన బాలనర్సింహా, మహేష్, భారత్, సంజీవ, దశరథ, కమలాకర్, యాదగిరి, వెంకటేశం, అయిలయ్య తదితరులున్నారు. అదే విధంగా పగిడిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతనంగా నిర్మిస్తున్న ఆలయంలో తనవంతుగా స్వామి వారికి విగ్రహం, ధ్వజస్థంబాన్ని అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తోటకూరి వెంకటేశం, సత్తయ , నవీన్, లింగస్వామి, తదితరులున్నారు.

## నిర్మల్ వార్త

# అడెల్లి మహాపోచమ్మ ఆలయానికి విరాళం అందజేత

<u>సారంగాపూర్, ప్రభాతవార్త :</u>



సారంగాపూర్ మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన అడెల్లి పోచమ్మ ఆలయానికి ఆదివారం నిజామాబాద్ జిల్లా హోప్ హాస్పిటల్ డాక్టర్ దేవులపల్లి శ్రీనివాస్ హాజరై అమ్మవారి దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయాన్ని దర్శించి అభివృద్ధి కార్యక్రమాలు చూసి తనవంతుగా రూ.10,116లు విరాళంగా ఆలయ ఈవో రంగు రవికిషన్‌కి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రమణరావు, ధర్మకర్త పురుషోత్తం రావు, శ్రీనివాస్‌శర్మ, బుచ్చన్న, సోనీ, నర్సయ్య, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# బాసర ఆలయానికి అగ్నిమాపక యంత్రాల కొనుగోలు

<u>ముధోల్, ప్రభాతవార్త :</u>



రాష్ట్ర వ్యాప్తంగా వరుస అగ్ని ప్రమాదాల ఘటనల నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా దేవా దాయ శాఖ కమీషనం ఆదే శాల మేరకు శ్రీ జ్ఞాన సర స్వతీ దేవస్థానంలో అగ్ని మాపక యంత్రాలు ఆది వారం కొనుగోలు చేసినట్లు ఆలయ ఈవో విజయ రామారావు తెలిపారు. వీటిని దేవస్థాన సెంట్రల్ ప్రసాదాల తయారీ, అన్నదానంతో పాటుగా వివిధ విబాగాలలో ఏర్పాటుచేయనున్నట్లు వెల్లడించారు. ఇందులో ఆలయ చైర్మెన్ శరత్ పాఠక్, ఇతర ఆలయ అధికారులు ఉన్నారు.

# ప్రశ్నాపత్రం లీకేజి దోషులను కఠినంగా శిక్షించాలి

<u>శాలిగౌరారం, మార్చి 19 ప్రభాతవార్త</u>

నిరుద్యోగుల పాలిట శాపంగా బిఆర్ఎస్ ప్రభుత్వం మారిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సిలో జరిగిన అవకతవకలను విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. మరలా ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం భాద్యత వహించాలన్నారు. నిరుద్యోగులకు వెంటనే పరీక్షలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఏ ఒక్క నోటిఫికేషన్ వేయకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. ప్రశాంత వాతావరణంలో పార్టీ పిలుపు మేరకు ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల దిష్టిబొమ్మలను దగ్ధం చేస్తుంటే పోలీసులు జోక్యం చేసుకుని దౌర్జన్యంగా తమపై దాడులు చేసి అదుపులోకి తీసుకున్నారన్నారు. పోలీసులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను తీవ్రంగా వేధిస్తున్నాడని ఆరోపించారు. పోలీసులు బిఆర్ఎస్ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తే తగిన సమయంలో బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, మాధారం, గురజాల ఎంపిటిసిలు నోముల జనార్ధన్, నక్క శంకరమ్మ మల్లేష్, నాయకులు భూపతతి అంజయ్య, తీరుపారి మల్లేష్, పెరుమాండ్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి పట్టణ కేంద్రంలో సీఎం కెసిఆర్ దిష్టి బొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు

మందమర్రి, ప్రభాతవార్త



టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, మంచిర్యాల డిసిసి ప్రెసిడెంట్ శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు మందమర్రి మార్కెట్‌లో తెలంగాణ సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో గ్రూప్-1 పేపర్ లీక్ చేసినవారి పై కఠినంగా చర్యలు తీసుకోవాలని, సిట్‌తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సిఎం కేసిఆర్ ఈ విషయంలో ఎందుకు మాట్లాడడం లేదని ప్రశ్నించారు. కోరి తెచ్చుకున్న రాష్ట్రంలో ఎవరికి న్యాయం జరగటం లేదన్నారు. తెలంగాణ వస్తే పిల్లల బ్రతుకులు మారుతాయని, ఉద్యోగాలు వస్తాయని అనుకుంటే ఏ ఒక్కరికి మేలు జరగలేదన్నారు. 30 లక్షల నిరుద్యోగుల పొట్ట కొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, విద్యాశాఖ మంత్రి టీపిపిఎస్సి చైర్మన్ బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు నీలయ్య, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గడ్డం రజిని, యువజన నాయకులు ఆకుల అంజి, బందెల రంజిత్, ఎండి నయీమ్, వడ్లూరి సునీల్ కుమార్, తులసి రాం, రవి, రమేష్, మహిళ నాయకులు స్వాతి, స్రవంతి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ రిపోర్టర్ రాం రెడ్డి సేవలు మరువలేనివి

### -శ్రీరాంపూర్‌లో రాంరెడ్డి ప్రథమ వర్ధంతి సభ

నస్పూర్, ప్రభాతవార్త



సీనియర్ రిపోర్టర్ యెక్కటి రాంరెడ్డి పత్రికా రంగంలో, తెలంగాణా ఉద్యమంలో చేసిన సేవలు మరువలేనివని నస్పూర్-శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భూపతి రవి, ప్రధాన కార్యదర్శి భాస్కర్ల రాజేశంలు అన్నారు. ఆదివారం శ్రీరాంపూర్‌లోని శారదా శిశు మందిర్‌లో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాం రెడ్డి ప్రథమ వర్ధంతి సభలో వారు మాట్లాడుతూ యెక్కటి రాంరెడ్డి విద్యావంతునిగా, ఉపాధ్యాయునిగా ఆయన చేసిన సేవలు మరువలేనివని చెప్పారు. సకల జనుల సమ్మె, తెలంగాణ ఉద్యమానికి కన్వీనర్‌గా ఉండి 44 రోజుల పాటు నిరహార దీక్షా శిబిరాన్ని నిర్వహించారని చెప్పారు. కోల్‌బెల్ట్ ప్రాంత విద్యా సంస్థల అధ్యక్షుడిగా విద్యార్థులను తెలంగాణా ఉద్యమంలోకి తీసుకొచ్చి ప్రజల్లో చైతన్యం నింపిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కోల్‌బెల్ట్ తెలంగాణ ఉద్యమ జర్నలిస్ట్‌గా నిలిచారని చెప్పారు. జర్నలిస్ట్‌గా 36సంవత్సరాల పాటు తన సేవలందించారని, ప్రజలకు అన్ని వేళాల ఒక సలహాదారునిగా ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు క్యాతం రాజేష్, కోశాధికారి నారాయణ రెడ్డి, సభ్యులు శ్రీపతి రాములు, కోడం రవి, మల్లేశం, పురుషోత్తం, సాగర్, నర్సయ్య, శ్రీనివాస్, రామకృష్ణ, బుచ్చిరెడ్డి, రాజ్‌కుమార్, సతీష్, నరేందర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మైనార్టీ నాయకులు

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి :



ఆదివారం రెబ్బెన మండల మైనార్టీ కమిటి ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ శాసన సభ్యులు ఆత్రం సక్కును కలిసి రెబ్బెన మండల కేంద్రంలో మైనార్టీల కొరకు షాదిఖాన కొరకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దీనికి శాసన సభ్యులు ఆత్రం సక్కు సానుకూలంగా స్పందించి నిధుల కొరకు కృషిచేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు జహురొద్దిన్, జాహీర్ బాబా, ముజమ్మిల్, ఆరిఫ్, పాక్స్ చైర్మన్ కార్నథం సంజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోడెం సుందర్శన్‌గౌడ్, యువ నాయకులు గుంపుల విమలేష్, బొమ్మినేని శ్రీధర్ పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి వెరబెల్లి రఘునాథ్ అన్న

లక్షెట్టిపేట రూరల్, ప్రభాతవార్త



లక్షెట్టిపేట మండలం, చందారం గ్రామంలోని మూడు నిరుపేద కుటుంబాలకు మంచిర్యాల జిల్లా బిజేపి అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ వెరబెల్లి ఫౌండెషన్ ఆధ్వర్యంలో ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అంజేయడం జరిగింది. లబ్దిపొందిన మూడు కుటుంబాలు 1) ఆకుల అఖిల, అఖిల నవీన(ఇద్దరు చిన్న పాపలు, వీరికి తల్లిదండ్రులు ఇద్దరు లేరు). 2) కోడిజుట్టు శివాని, కోడిజుట్టు సిరిచందన(ఇద్దరు చిన్న పాపలు, నిరుపేద కుటుంబం). 3)గాజుల జ్యోతి(భర్త చనిపోయి ఇద్దరు చిన్న పాపలతో ఉన్న నిరుపేద కుటుంబం) ఈ కార్యక్రమంలో మండల పట్టణ ప్రధాన కార్యదర్శి నాగి రెడ్డి హేమంత్ రెడ్డి, ఉపాధ్యాక్షులు వోడ్నాల శ్రీరామ్, బిజెవైఎం మండల అధ్యక్షుడు దొంతుల వినోద్, లక్షెట్టిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గడికొప్పుల చంద్రమౌళి, స్థానికులు శాఖ ప్రశాంత్, బందెల నగేష్, సారం మల్లన్న, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కేసిఆర్ దిష్టిబొమ్మ దహనం

మందమర్రి, ప్రభాతవార్త




అదివారం టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు మందమర్రి మండలంలోని రాష్ట్రీయ రహదారి పైన మందమర్రి మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్దం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మందమర్రి మండల అధ్యక్షులు కడారి జీవన్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది సంవత్సరాల నుండి మొట్టమొదటిసారిగా గ్రూప్ వన్ నోటిఫికేషన్లు టీఎస్‌పిఎస్‌సి తెలంగాణ పబ్లిక్ కమిషన్ సర్వీస్ పేపర్లు లీక్ అయిందని దీనిపైన సిబిఐతో లేదా సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 30లక్షల మంది విద్యార్థిని విద్యార్థులు నిరుద్యోగ యువత రాత్రింబవళ్ళు కష్టపడుతూ చదువుకుంటున్నారని వారి తల్లిదండ్రులు భూములు అమ్ముకొని, బంగారం అమ్ముకొని కోచింగ్ సెంటర్లకు డబ్బులు కడుతున్నారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నీళ్లు, నిధులు, నియమాకాల కోసమని తెలంగాణ ఏర్పాడిన తర్వాత, లీకుల రాజ్యం, లిక్కర్‌ల రాజ్యమైందని ఆరోపణ చేశారు. పేపరు లీక్ చేసిన వ్యక్తి అరుణ్ అనే వ్యక్తి తన ప్రేయసి కోసం పేపర్ లీక్ చేశానని చెప్పున్నాడని, కానీ దాని వెనుక పెద్ద రాజకీయ కుట్రని కాంగ్రెస్ పార్టీ వ్యక్తం చేస్తుంది. వెంటనే లిల్లీకుల పైన సమగ్ర విచారణ జరిపి నిందితులను కఠనంగా శిక్షించాలని ఆయన కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం 30 లక్షల మంది నిరుద్యోగులకు త్వరగా న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాల్వ కుమార్, రామంచ రాములు, బద్ది రమేష్, కొండపర్తి భగత్, భూనేని వేణు, సాయి, హనుమంతు, తిరుపతి, మైపాల్, రవి తదితరులు పాల్గొన్నారు.


## మంచిర్యాల వార్త

## ఏఓకు ఫిర్యాదు

వేమనపల్లి, ప్రభాతవార్త







గొర్లపల్లికి చెందిన వినాయకషాపులో అధిక ధరలకు ఎరువులు అమ్ముతూ అమాయక రైతులను మోసం చేస్తున్నారని విష్ణువర్ధన్ గౌడ్ అనే రైతు ఇంచార్జి ఏఓ విజయకుమూర్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. రూ.330 నుంచి రూ.350 వరకు యూరియా, రూ.1400 నుంచి రూ.1500 వరకు కాంప్లెక్స్ ఎరువులను ఎమ్మార్పీ ధర లేకుండా విక్రయిస్తున్నారన్నారు. రైతులకు ఎలాంటి బిల్లులు ఇవ్వకుండా తెల్లకాగితంపై లెక్కలు రాసి రైతులకు బిల్లులు ఇస్తున్నారని తెలిపారు. నకిలీ మందులు రైతులకు అంటగడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫర్టిలైజర్ యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## తల్లి చల్లగా కాపాడు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



నూతనంగా చిగురించే రోజుల్లో ఉగాది ప్రారంభంలో గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు, మొక్కులు చెల్లిస్తారు. ఆదివారం చివరి రోజు కావడంతో పట్టణంలో పండుగ వాతవరణం ఏర్పడింది. ఉదయం నుండి డప్పు చప్పులతో మహిళలు పెద్ద సంఖ్యలో పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు.

## రాష్ట్రస్థాయి ఉగాది కవి సమ్మేళననానికి కవి గోపగాని ఎంపిక

దండేపల్లి రూరల్, ప్రభాతవార్త



శ్రీ శోభకృత్-నామ..ఉగాది పర్వదిన సందర్భంగా తెలంగాణ భాషా సాంస్కతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి కవి సమ్మేళనంలో పాల్గొనటానికి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దండేపల్లికి చెందిన కవి రచయిత ఉపాధ్యాయుడు గోపగాని రవీందర్‌కు ఆహ్వానం అందింది. ఈ నెల 22 బేధవారం రవీంద్రభారతిలో జరిగే తెలంగాణ సహాజీవన సామరస్య విలువలు అనే అంశం పైన కవితా గానం చేస్తారు. ఈ సందర్భంగా గోపగాని రవీందర్‌కు పలువురు కవులు, రచయితలు అభినందనలు తెలిపారు.

# భట్రాజు సంఘం బలోపేతానికి కృషిచేయాలి

ప్రభాతవార్త, ఆసిఫాబాద్ ప్రతినిధి:



భట్రాజు సంఘ బలోపేతానికి సంఘ సభ్యులు కృషిచేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భట్రాజు సంఘం అధ్యక్షుడు కేసిపెద్ది రామరాజు అన్నారు. ఆదివారం ఆసిఫాబాద్ పట్టణంలోని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా భట్రాజు సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నికల పరిశీలకులు తుమికి శంకర్ రాజుతో కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భట్రాజు సంఘం జిల్లా అధ్యక్షులుగు ఎ.జగన్నాథ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎ. కృష్ణంరాజు, కోశాధికారిగా ఎస్.శ్రీనివాస్‌రాజు, గౌరవ అధ్యక్షులుగా బి.ప్రసాద్ రాజు, ఉపాధ్యక్షులుగా టి.మధుసూదన్ రాజు, సంయుక్త కార్యదర్శిగా ఎ. నరేందర్ రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరిగా ఎస్. సత్యనారాయణ రాజు, ముఖ్య సలహాదారులుగా టి. శ్రీహరిరాజు, కార్యవర్గ సభ్యులుగా ఎస్ సుధాకర్ రాజు, ఎస్ శ్రీనివాస్‌రాజు, ఈ రామరాజు, టి.వంశీ రాజు, బి.రాజ్ మొగిలి రాజు, యువజన విభాగం జిల్లా అధ్యక్షులుగా శశిధర్‌రాజు, సంయుక్త కార్యదర్శిగా సాయిరాజు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా ఎస్. రామాదేవి, ప్రధాన కార్యదర్శిరాలుగా వీనాదేవి, ఉపాధ్యాక్షురాలుగా శైలజ, లక్ష్మి, సంయుక్త కార్యదర్శురాలుగా స్వర్ణలత, కోశాధికారిగా సరోజ, ఆర్గనైజింగ్ సెక్రటరిగా అభినయశ్రీ, కార్యవర్గ సభ్యులుగా పూజ, నాగాంజలిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా భట్రాజు సంఘం కార్యవర్గ సభ్యులు శ్రీధర్‌రాజు, చంద్రశేఖర్ రాజులు పాల్గొన్నారు.

# పట్నాపూర్‌లో ఘనంగా సామూహిక వివాహాలు

జైనూర్, ప్రభాతవార్త :



ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని పట్నాపూర్‌లో గల సిద్దేశ్వర్ సంస్థాన్ ఆలయంలో ఆదివారం సామూహిక వివాహక వేడుకలు ఘనంగా జరిగాయి. సామూహిక వివాహ వేడుకల్లో నాలుగు జంటలకు సామూహిక వివాహాలు నిర్వహించారు. వేడుకల్లో వధూ వరులు ఖందరే సుదం, ప్రియాంకతో దోడే దీపక్, శ్రీదేవి, ఆత్రే సుదామ, కవిత ఆక్రె చరణ్, విజయలక్ష్మి,జంటలు ఏకమయ్యాయి. వివాహం చేసుకున్న నూతన జంటల వధూవరులకు పట్నాపూర్ సిద్దేశ్వర, సంస్థాన్ అధ్యక్షులు ఇంగ్లే కేశవ్‌దాదా,వామన్‌దాదా ఇంగలే, పట్నాపూర్ సర్పంచ్ ఖందరే బాలాజీలు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులు సద్గురు పూజాజీ బాబా సమాధి మఠంలో పూజలు నిర్వహించి బాబా ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా సిద్దేశ్వర సంస్థాన అధ్యక్షులు ఇంగ్ల కేశవ్ మాట్లాడుతూ ప్రతీ ఏడాది సంస్థల్లో నిరుపేదలకు సామూహిక వివాహాలు నిర్వహించి సద్గురు పూలాజీ బాబా చూపిన మార్గంలో వివాహాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నిరుపేదలకు తక్కువ ఖర్చుతో వేడుకలు జరిపేందుకు ప్రతి ఏడాది సామూహిక వివాహాలను నిర్వహిస్తున్నామని, వివాహ వేడుకల్లో అధిక ఖర్చులు కాకుండా తక్కువ ఖర్చుతో సామూహిక వివాహాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సామూహిక వివాహ వేడుకల్లో ఆదివాసి సేవా సమితి అధ్యక్షులు ముకాడే విష్ణు, సుభాష్ దుర్కే, దదరావు మగాడే, గరులే దత్త,బొడ్కే శ్యంరావు, నూతన వధూవరులు, బంధువులు, మిత్రులు నాయకులు, పూలాజీబాబా భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో నిరుపేదల కుటుంబాలకు ఆర్థిక సహాయం

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలం కోసిని గ్రామ పంచాయతీ పరిధిలోని కోలాంగూడ గ్రామంలో కమ్యూనిటిని పోలీసింగ్‌లో భాగంగా ఆదివారం కాగజ్‌నగర్ రూరలన సీఐ నాగరాజు ఆధ్వర్యంలో గ్రామంలోని 20 నిరుపేద కుటుంబాలకు 5 క్వింటాళ్ల బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ (ఐపీఎస్) ఆదేశాల మేరకు, కాగజ్‌నగర్ డిఎస్పి కరుణాకర్ సూచనలు మేరకు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించినట్లు సీఐ నాగరాజు తెలిపారు. అనంతరం గ్రామస్థులకు అవగాహ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామస్థులు ఎవరు కూడా అటవీ జంతువులను చంపేందుకు విద్యుత్ తీగలను అమర్చవద్దని, అలా చేయడం వల్ల అటవీ జంతువులతో పాటు మనుషుల ప్రాణాలు కూడా పోయే ప్రమాదం ఉందని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించి అటవీ జంతువులను చంపితే పీడీయాక్టు కేసులు నమోదు చేస్తామన్నారు. బడిఈడీ పిల్లలను ఖచ్చితంగా బడికి పంపించాలని గ్రామస్థులకు సూచించారు. అదే విధంగా బాల్య వివాహాలను అరికట్టాలని, బాల్య వివాహాల, బాల్య వివాహాల వల్ల జరిగే చెడు పరిణామాలను కాగజ్‌నగర్ ఎస్ఐ సోనియా గ్రామస్థులకు వివరించారు. గ్రామంలోకి ఎవరైనా అపరిచిత వ్యక్తులు వస్తే వంఎటనే పోలీసులకు సమాచారం అందించాలని గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మనో, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

బెజ్జూర్,ప్రభాతవార్త :



బెజ్జూర్ మండలంలోని గబ్బాయి గ్రామానికి చెందిన ఎలాది వెన్నెల ఏకలవ్య గురుకులం ఉట్నూర్‌లో చదువుతూ తీవ్ర అనారోగ్యం కారణంగా బుధవారం మృతిచెందగా. ఆదివారం ఆదివాసి నాయకులు విద్యార్థిని కుటుంబాన్ని పరమార్శించి కుటుంబానికి రూ. 7 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి పెద్దలు సిడం సకారాం, ఆదివాసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మణ్, మడావి వెంకటరావు, పంచాయతీ సెక్రటరి సద్మెక రమేష్, ఎన్క శ్రీమరి, నైతం సత్తయ్య, ఆత్రం మాంతయ్య, ఎలాది నారాయణ పాల్గొన్నారు.

## పిచ్చికుక్కల దాడిలో పలువురికి గాయాలు

జైనూర్, ప్రభాతవార్త :



జైనూర్ మండలంలో పిచ్చికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. రెండు రోజుల్లో 12 మందిపై దాడి చేశాయి. జైనూర్ మండల కేంద్రానికి చెందిన అజర్, మాడవి రమ, బాడిరావు, ముజాహిద్,శాహెనాజ్, జమిని గ్రామానికి చెందిన నాగుబాయి, దయానంద్, రమేష్, ఆషపల్లి గ్రామానికి చెందిన వైజానంద్, పొలస గ్రామానికి చెందిన సులోచనలపై పిచ్చికుక్కలు దాడిచేసి గాయాలు చేశాయి. రెండు రోజుల్లో 12 మందిపై పిచ్చి కుక్కలు దాడి చేయడంతో మండల వాసులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ రోజు ఏదో ఒక మండలంలోని ఇలాంటి సంఘనలు జరుగుతూనే ఉన్నప్పటికి అధికారులు నివారణ చర్యలు చేపట్టడం లేదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పిచ్చి కుక్కల స్వైర విహారాన్ని అరికట్టాలని కోరుతున్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

## ఘనంగా సాయిబాబా 6వ వార్షికోత్సవం

కౌటాల,ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని సాయిబాబా దేవస్థానం 6వ వార్షికోత్స వాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు సాయిబాబాకు పాలాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు భక్తులకు తీర్ధ ప్రసాదాలు పంచి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి


కౌటాల,ప్రభాతవార్త :



యువత క్రీడల్లో రాణించాలని ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలోని గుడ్లబోరి గ్రామ యువకులకు క్రికెట్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని క్రీడలు, చదువుపై మక్కువ చూపి కొలువులు సాధించాలని అన్నారు. పోలీసు ఎళ్లవేళలా తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఆయన వెంట సర్పంచ్ రాందాస్ సబ్ ఇంజనీర్ అజయ్‌కుమార్, యువకులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా కోనేరు గంగస్థాన ఘాట్ల ప్రారంభం

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



కాగజ్‌నగర్ మండలంలోని నజ్రూల్‌నగర్ విలేజ్ నెం.1లో కలకత్తా తరహాలో బెంగాళీలు ఏర్పాటు చేసిన నీటి కోనేరును ఆదివారం ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి, జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావులు ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన వారిని బెంగాళీలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోనేరు ఘాట్‌ను మరో రూ. 50లక్షలతో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, భక్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


# తలమడుగు మండల బీసీ సంఘం అధ్యక్షులుగా మేకల రవికాంత్ యాదవ్ ఎన్నిక

ఆదిలాబాద్, ప్రభాతవార్త :



రెండు నెలలుగా గ్రామాలలో కమిటీలను వేస్తూ అలుపెరుగని సేవకుడిలా బీసీల కష్టాలు తెలిసిన వ్యక్తి రవికాంత్ యాదవ్‌ను ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. బీసీలలోని అన్ని కులాలు ఎప్పుడైతే ఏకతాటి మీదికి వస్తాయో అప్పుడే బీసీల అభ్యున్నతి జరుగుతుందని మనందరం కలిసి ఉందామని, అభివృద్ధి జరుపుకుందామని బీసీ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దత్తు శ్రీనివాస్‌లు అన్నారు. తలమడుగు మండల కేంద్రంలో గల రైతు అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎలక్షన్‌ను నిర్వహించారు. ఈ ఎలక్షన్‌కు ముఖ్య అతిథులుగా ఆదిలాబాద్ జిల్లా బీసీ సంఘం నాయకులు ఘనంగా డప్పు చప్పుల నడుమ స్వాగతం పలికారు. ముందుగా విగ్రహానికి పూలమాల వేసి అనంతరం నిర్వహించిన సమావేశంలో హాజరయ్యారు. ఎలక్షన్‌ను వారి ఆధ్వర్యంలో జరిపారు. ఈ ఎలక్షన్‌కు ముఖ్య అతిథులుగా ఆదిలాబాద్ జిల్లా బీసీ సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం నిర్వహించిన సమావేశంలో హాజరయ్యారు. ఎలక్షన్‌ను వారి ఆధ్వర్యంలో జరిపారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవుల కోసం దాదాపుగా మూడు గంటల పాటు వాడివేడిగా నువ్వానేనా అంటూ మాటల యుద్ధాలతో గందరగోళం ఏర్పడగా జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి జోక్యం చేసుకుని గందరగోళాన్ని సద్దుమణిగించారు. అనంతరం మండల అధ్యక్షులుగా మేకల రవికాంత్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నుకుని ప్రధాన కార్యదర్శి పదవి కోసం ఇద్దరు సభ్యులు నిలబడడం జరిగింది. అందులో మేకల వెంకన్న కొన్ని ఓట్లతో గెలుపొందడం జరిగింది. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు నూతనంగా ఎన్నుకున్న మండల అధ్యక్షులను ప్రధాన కార్యదర్శులను శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం బీసీ సంఘం మండల అధ్యక్షులు మేకల రవికాంత్ యాదవ్ మాట్లాడుతూ మండల బీసీ ప్రజల కోసం ప్రతీరోజు పోరాడుతూ వారి అభివృద్ధికి ఎళ్లవేళలా కృషి చేస్తూ ఉంటానని, నన్ను నమ్మి ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని, ఎప్పటికి రుణపడి ఉంటానని అన్నారు. తెలంగాణ కోసం ఎన్నో రోజులు అహర్నిషలు కష్టపడిన వ్యక్తి ఫోటో లేకపోవడం తెలంగాణ సిద్దాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఫోటో ఫ్లెక్సీపై లేకపోవడంపై పలువురు బీసీ నాయకులు ఆవేదన వ్యక్తంచేశారు.

# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

జైనథ్, ప్రభాతవార్త :



ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో వైద్య ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న పేదలకు సీఎంఆర్ఎఫ్ పథకం ఎంతో మేలు చేస్తుందని జైనథ్ గ్రామ సర్పంచ్ ధూమాల దేవన్న అన్నారు. ఆదివారం రోజు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను సర్పంచ్ దేవన్న అందజేశారు. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ 60 వేల చొప్పున 160000 అందించడం జరిగింది. నలుగురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూమల దేవన్న, ఉప సర్పంచ్ రాకేష్ రెడ్డి, ఎంపిటిసి సుదర్శన్, దేవాదాయశాఖ మాజీ చైర్మెన్ వెంకట్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సుభాష్ యాదవ్, నాయకులు పి.గణేష్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రామాలయంలో గీతా పారాయణం

బోథ్, ప్రభాతవార్త :



బోథ్ మండలం సొనాల రామాలయంలో ఆదివారం గీతా పారాయణం కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలకు చెందిన భక్తులు గీతా పారాయణంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్లోల నర్సింగ్‌రెడ్డి భక్తులకు మార్గనిర్దేశం చేశారు. అనంతరం అన్న ప్రసాదాన్ని భక్తులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటి అధ్యక్షులు జివి రమణ, గ్రామ సర్పంచ్ చెట్లపెల్లి సదానందం, రామాలయ కమిటి సభ్యులు, మహిళలు, యువతులు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల రూరల్, మార్చి 19 ప్రభాతవార్త



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఆయుష్మాన్ భారత్ పథకంలో ప్రతి ఒక్కరు చేరేందుకు ఈకేవైసీ నమోదె కేంద్రాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు శేపూరి రవీందర్ సహకారంతో ఆ పార్టీ సీనియర్ నాయకులు పొట్లపల్లి సుభాష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు ఆయుష్మాన్ భారత్ కార్డుపై అవగాహన కల్పించి ఈకేవైసీ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రతి ఒక్కరికీ రూ. 5 లక్షల వరకు ఏ ఆసుపత్రిలోనైనా ఉచితంగా చికిత్స చేయించుకోవచ్చని తెలిపారు. ఈ నెల 31 వరకు గ్రామంలో ఉచితంగా నమోదు చేస్తున్నామని, ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు ధనుంజయ్య, నర్సింహా, సత్తిరెడ్డి, శ్రీను, తిరుమలేష్, నర్సింహా, నరేష్, లింగారెడ్డి, సందీప్, హరీష్‌రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కట్టమైసమ్మకు బోనాలు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :






పట్టణంలోని సర్‌సిల్క్ ఎల్‌బిఎస్ మార్కెట్ సమీపంలో శ్రీ కట్టమైసమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఆలయ కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం కట్టమైసమ్మకు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి కోనేరు రమాదేవి, భక్తులు బోనాలు సమర్పించారు. అంతకు ముందు బోనాలతో శోభాయాత్రను నిర్వమించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో వడగళ్ల వర్షంతో అపార నష్టం

చౌటుప్పల్, మార్చి 19 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం మధ్యాహ్నం వగగళ్ల వర్షం కురియడంతో రైతులు, కూరగాయల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. మండలంలోని చౌటుప్పల్, మందోళ్ల గూడెం, చిన్నకొండూరు తూర్పు గూడెం, సింగరాయి చెర్వు, పంతంగి, ఎస్.లింగోటం, గుండ్లబావి తదితర గ్రామాల్లో భారీ ఎత్తున వడగళ్ల వర్షం కురిసింది. దీంతో ఆయా గ్రామాల్లోని రైతులు సాగు చేసిన వరి పంటలు, కూరగాయల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ సందర్భంగా సిపిఎం, రైతు సంఘం నాయకులు బూర్గు కృష్ణారెడ్డి తదితరులు దెబ్బతిన్న పంటలను సందర్శించి పరిశీలించారు. వడగళ్లతో నష్టపోయిన రైతులకు పంటలను సర్వే చేసి ఎకరాకు రూ.50 వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

## సమాజ శ్రేయస్సును కాంక్షించిన దుర్గం ట్రస్ట్

ఉట్నూర్, ప్రభాతవార్త :



సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ పలు సేవా కార్యక్రమాలను చేపడుతూ దుర్గం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉదారత చాటుతున్నారు. అందులో భాగంగానే ట్రస్ట్ చైర్మెన్ దుర్గం శేకర్ స్వగ్రామమైన దేవాదాపూర్‌లో ఉట్నూర్ మండలం పులిమడుగు గ్రామానికి చెందిన ఆడె అశోక్ వివాహానికి తనవంతుగా సహాయం అందజేశారు. ఆడె అశోక్ తల్లితండ్రులు గత కొన్నేళ్ల క్రితమే తనవువాలించగా సోదరుడు సైతం రహదారి ప్రమాదంలో మృతిచెందారు. సదరు యువకుడి ఆర్థిక పరిస్థితులను సామాజిక సేవ చేసే బాబాశ్యాం ద్వారా తెలుసుకున్న ఆలయన వివాహ భోజనాల కోసం ఆర్థిక సహాయాన్ని చేసేందుకు ముందుకు వచ్చారు. దీంతో ఆయనకు గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు. దుర్గం రాజన్న, తాళ్లపెల్లి బుచ్చన్న, సంజీవ్‌కుమార్, దుర్గం రాంచందర్, జాడి సుధాకర్, తాళ్లపెల్లి సునీల్, సిగుడ్డ రాజేష్, రాథోడ్ రాజునాయక్, రాథోడ్ గంగేశ్వర్, రాథోడ్ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులో జరిగిన అవినీతి అక్రమాలపై సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ధర్నా చేపట్టనున్నట్లు బీజేపి నాయకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు తెలిపారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపులో జరిగిన అవినీతి, అవకతవకలను నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి డబుల్‌బెడ్‌రూం ఇండ్ల దరఖాస్తుదారులందరూ , ఇండ్లు లేని నిరుపేదలు, మహిళలు పెద్ద ఎత్తున వచ్చి ధర్నాకు మద్దతు తెలిపాలని ఆయన కోరారు.

# ఆదర్శంగా నిలుస్తున్న దేవాపూర్ గ్రామం

## బీఆర్ఎస్ హయాంలో రేపురేఖాలు మారిన గ్రామం..

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతిలో తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామం ఆదర్శ గ్రామంగా నిలుస్తోంది. జిల్లా స్థాయిలో ఆదర్శ గ్రామంగా నిలపడానికి స్థానిక సర్పంచ్ ఫాతిమా అబ్దుల్లా నిర్విరామంగా గ్రామ సేవల్లో నిమగ్నమయ్యారు. గ్రామస్తుల సహాయ, సహకారాలు తీసుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తున్నారు. తెలంగాణ



ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు సర్పంచ్ ఎంతగానో కృషి చేస్తున్నారు. పల్లె ప్రగతిలో భాగంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి గ్రామంలోని ప్రతి ఇంటికీ తడి చెత్త, పొడి చెత్త బకెట్లను అందజేసి గ్రామంలో ఎక్కడ అపరిశుభ్రంగా ఉంచకుండా చూస్తున్నారు. తెల్లవారు జామున గ్రామ వీధులలో గ్రామపంచాయతీ ట్రాక్టర్ చెత్త



కోసం గ్రామస్తుల ఇంటి దగ్గరికి వెళ్లి పంచాయతీ పరిశుభ్రత కార్మికులు చెత్తను సేకరిస్తున్నారు. ఆ వేసిన చెత్తను సెగ్రిగేషన్ షెడ్‌లో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఎరువులను తయారు చేస్తారు. గ్రామంలో ఎక్కడ మురుగు కాల్వలు అస్తవ్యస్తంగా మారక ముందే సిబ్బందితో సర్పంచ్ ప్రతి రోజు శుభ్రం చేయిస్తున్నారు. చెత్తను తీసిన వెంటనే బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ గ్రామస్తులు రోగాల బారిన పడకుండా చూస్తున్నారు. బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు సహకారంతో గ్రామంలో 90లక్షల రూపాయలతో సీసీ రోడ్లు వేయించారు. మరికొన్ని లక్షలతో నాలిలు కట్టించారు. ఎమ్మెల్యే గ్రామానికి ఎప్పుడూ తోడుగా ఉంటూ అన్ని విధాల సహకరిస్తున్నారు. రాత్రి సమయంలో గ్రామంలో చీకటి అనేది లేకుండా ఎల్ఈడీ లైట్లు ప్రతి స్తంభానికి పెట్టించారు. అంతే కాకుండా ఆరు హైమాస్ లైట్లు గ్రామంలో పెట్టించ చడంతో గ్రామం మొత్తం నల్లటి చీకటిలో తెల్లటి వెలుగులో అతి సుందరంగా కనబ రుస్తున్నాయి. అటవీశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఇటీవల పల్లె ప్రగతిలో హరితహారంలో పెట్టిన రోడ్లకు ఇరువైపులా పెట్టిన మొక్కలు రహ దారంతా గ్రీన్ కలర్‌లో కూల్ వెదర్ వచ్చేటట్టు చేసిన స్థానిక సర్పం చ్‌ను అభి నందించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో చిన్న పార్కులాగా చెట్లతో అంద మైన వాతా వారణాన్ని తయారు చేశారు. దొంగతనాలకు ఆస్కారం లేకుండా వీధివీధిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

**మరింత అభివృద్ధి చేస్తాం....**

**-అబ్దుల్లా, బీఆర్ఎస్‌వీ జిల్లా నాయకుడు, సర్పంచ్ తనయుడు**



స్వరాష్ట్రం వచ్చాక మా గ్రామం రూపు రేఖాలు మారాయి. మా అమ్మ సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత సొంత డబ్బులతో అనేక సేవ కార్య క్రమాలు చేప ట్టాం. గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పర్చ డానికి కృషి చేస్తున్నాం. తెలంగాణ ప్రభుత్వం తీసు కొస్తున్న ప్రతి ఒక్క పథకాన్ని గ్రామంలో అమలు పరుస్తున్నాం. ఈ పథకాల వల్ల కలిగే లాభా లను గ్రామస్తులకు తెలియ జేస్తున్నాం. గ్రామాభివృద్ధికి మూల ప్రదాత స్థానిక ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు. ఈయనకు ఎప్పటికీ మేము రుణపడి ఉంటాం.

# ప్రశ్నపత్రాలు లీకేజీకి బాధ్యత వహిస్తూ మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలి

### -బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ డిమాండ్

**మంచిర్యాల, ప్రభాతవార్త**

టీఎస్పీఎస్సీ లీకేజీ కేసును సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని పరీక్షలకు సిద్ధం అవుతున్న యువతకు 1 లక్షరూపాయల నష్ట పరిహారం అందించాలి డిమాండ్ చేస్తూ ఆదివారం రోజు బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాయాన్ని బిజెపి నాయకులు కార్యకర్తలు ముట్టడించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లా డుతూ తెలంగాణ వస్తే మన ఉద్యోగాలు మనకు వస్తాయని ఎన్ని కలలు పెట్టుకున్న యువత ఆశలకు ఈ రాష్ట్ర ప్రభుత్వం కాల రాసిందని అన్నారు. టీఎస్‌పిఎస్సిలో ప్రశ్న పత్రాల లీకేజీ మంత్రి కేటీఆర్ అండదండలతో జరుగుతుందని టీఆర్ఎస్ కార్యకర్తలకు ఈ ప్రశ్న పత్రాలు అందించి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ జీవితాలతో ఈ రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం అడుతుందని అన్నారు. ఒక్కరూ పేపరు లీక్ చేయడం వలన ప్రభుత్వ తప్పు పట్టడం సరి కాదని మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. ఒక్క కేసిఆర్ వల్ల రాష్ట్రం మొత్తం నాశనం అయింది. చాలదా అని అన్నారు. నిరుద్యోగ యువత తల్లిదం డ్రులు కష్టపడి తమ పిల్లలను చదివించి హైదరా బాద్‌కి పంపి వేల రూపాయ లతో కోచింగ్లు ఇప్పిస్తు ఉంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటం ఆడు తుంది. అని అన్నారు. నిరుద్యోగ యువత ఎవరు కూడా అధైర్య పడవద్దని బిజెపి మీకు అండగా ఉండి నిరుద్యోగుల తరుపున పోరాటం చేస్తుందని భరోసానిచ్చారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ మంత్రి కేటిఆర్ తక్షణమే రాజీనామా చేయాలని, సిట్టింగ్ జడ్జితో ఈ కేసును విచారణ జరిపించాలని పరీక్షలకు సిద్ధం అవుతున్న



యువతకు 1 లక్ష రుపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోనుగంటి రంగరావు, పెద్దపల్లి పురుషోత్తం, అందుగుల శ్రీనివాస్, మునిమంద రమేష్, ఆకుల అశోక్ వర్ధన్, తుల ఆంజనేయులు, పట్టి వెంకట కృష్ణ, జొగుల శ్రీదేవి, మధవరపు రమణ రావు, బద్దె లక్ష్మన్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, వీరమల్ల హారి గోపాల్, అగల్ ద్యూటి రాజు, విశ్వంభర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, సప్పిడి నరేష్, కోడి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహా సమ్మేళనం పేరుతో మహా మోసం

**నస్పూర్, ప్రభాతవార్త**

నస్పూర్ పట్టణంలోని సిసిసి సింగరేణి స్కూల్ పూర్వ విద్యార్థుల మమా సమ్మేళనం పేరుతో మహా మోసం జరిగిందని పూర్వ విద్యార్థులు కొంత మంది తెలిపారు. ఆదివారం సిసిసి సింగరేణి స్కూల్ ప్రాంగణంలో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం అంటూ ఒక కమిటీ ఏర్పాటు చేసి పూర్వ



విద్యార్థుల నుండి 40 లక్షల రూపాయలు వసూలు చేశారని వాటి ఖర్చు వివరాలు చెప్పకుండా పూర్వ విద్యార్థుల కోసం కుటుంబ్ యాప్‌లో బడి కోసం ఒక గ్రూప్‌ను క్రియేట్ చేసి దాని ద్వారా అందరిని నమ్మించి, ప్రతి క్లాస్ నుండి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసి, ఆ సొమ్మును ఎలా ఎందుకు ఖర్చు చేశారో చెప్పమని సమావేశాలు ఏర్పాటు చేస్తే ఆ సమావేశాలకు రాకుండా తప్పించుకు తిరుగుతూ, వివరాలు అడిగిన వారి మీద యాప్‌లో దుష్ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు విచారణ చేసి వీరిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రావు, రవిశంకర్, రాజబాబు రెడ్డి, నర్సయ్య, వైకుంఠం, అనిల్ కుమార్, సునిల్ కుమార్, వేణు, నక్క చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

## గూడెం సత్తన్న సన్నిధిలో కలెక్టర్ దంపతులు

**దండేపల్లి రూరల్, ప్రభాతవార్త**

దండేపల్లి రెండవ అన్నవరంగా పేరొందిన గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారిని ఆదివారం మంచిర్యాల జిల్లా కలెక్టర్



బదావత్ సంతోష్ దంపతులు కుటుంబ సమేతంగా వచ్చి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ అర్చకులు సాదర స్వాగతం పలికారు. శాలువాతో సత్కారించి లడ్డూప్రసాదం అందజేశారు.

## ముధోల్‌లో ర్యాపిడ్ యాక్షన్ బలగాల ఫ్లాగ్ మార్చ్

**ముధోల్, ప్రభాతవార్త :**



ముధోల్ మండల కేంద్రంలో ఆదివారం ర్యాపిడ్ యాక్షన్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్, ఐలమ్మ చౌక్, బస్టాండ్ కొలిగల్లీ, మజీద్ చౌక్, రామ్ మందిర్, పాత బస్టాండ్ మీదుగా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా ముధోల్ సీఐ వినోద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్, భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పటేల్, ఆర్ఎఎఫ్ బెటాలియన్ డిప్యూడి కమాండెంట్ శ్రీకాంత్ ఆదేశానుసారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో శాంతి భద్రతల సమస్యలు లేకుండా ఉండేందుకు ముందస్తుగా ర్యాలీలు నిర్వహిస్తుంటారని తెలిపారు. శాంతి భద్రతలకఉ విఘాతం కలుగకుండా ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. ఇందులో ఆర్ఏఎఫ్ ఎస్సై యాదయ్య, ముధోల్ ఎస్సై తిరుపతి, తానూర్ ఎస్సై బి.విక్రమ్, ఏఎస్సైలు సుదర్శన్ బౌద్ధ, దిగంబర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నేడే గురుకుల ప్రవేశానికి చివరి రోజు

**సారంగాపూర్, ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని అన్ని సాంఘీక గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశానికి ఈనెల 20వ తేది వరకు గడువు పొడగించారని జామ్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రామకళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తికలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## బుద్దుడి మార్గం స్ఫూర్తిదాయకం

### - ముధోల్ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి

**ముధోల్, ప్రభాతవార్త :**



ప్రపంచానికి శాంతి, అహింసాయుత మార్గాన్ని చూపిన గౌతమబుద్ధుడి మాటలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి అన్నారు. ఆదివారం తానూర్ మండలంలోని వడ్గాం గ్రామంలో భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 10వ భవ్య బౌద్ధ ధర్మ పరిషత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భగవాన్ గౌతమ బుద్ధుడు డా.బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు, రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. భారతదేశంలో బుద్ధుడు తన బోధనలతో ప్రజలను ప్రభావితం చేశారన్నారు. తానుకూడా అంబేద్కర్ అనుచరుడినని, అన్నివర్గాల ప్రజలు కలిసిమెలిసి ఉండేందుకు బాబా సాహెబ్ రచించిన రాజ్యాంగం దోహదపడిందని వివరించారు. ప్రతీ ఒక్కరూ మైత్రి, కరుణ భావనతో మెలగాలని కోరారు. రాజ్యాంగం ప్రకారమే సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యేను నిర్వాహకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ బిక్షువులు, జడ్పి వైస్ చైర్మెన్ సాగరబాయి, రాజన్న, మండల కన్వీనర్ పోతారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గోవింద్‌రావు, పాటిల్, సర్పంచ్ సంతోష్, సీనియర్ నాయకులు వీరేష్, దత్తు, మండల నాయకులు, బిఎస్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్ గడపాలే, సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.